https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 254 | కర్నూలు | సోమవారం, 29 జనవరి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 05 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# జనసేన-టీడీపీ గెలుపును ఆపలేరు

175 సీట్లు గెలుస్తామంటున్న జగన్ పులివెందులలో గెలవాలని సవాల్

పత్తికొండలో టీడీపీ 'రా.. కదలిరా.. ' బహిరంగ సభలో ప్రసంగించిన చంద్రబాబు

**కర్నూలు, జనవరి28(శ్రీచక్ర) :** కర్నూలు జిల్లా పత్తికొండలో నిర్వహించిన టీడీపీ 'రా... కదలి రా' బహిరంగ సభలో అధికార వైసీపీపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శల దాడి చేశారు. జగన్ కేవలం బిల్డప్ బాబాయ్ అని, ఆయనకేమీ తెలియదని ఎద్దేవా చేశారు. మొత్తం 175 సీట్లు గెలుస్తామని జగన్ అంటున్నారని, జగన్ ముందు పులివెందులలో గెలవాలని సవాల్ చేస్తున్నా అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలోని 10 మంది మంత్రులు ఈసారి పోటీ చేయడం లేదని ఎద్దేవా చేశారు. నంద్యాలలోని ముస్లిం వర్గానికి ఏమైనా సాయం చేశారా? అని జగన్‌ను ప్రశ్నించారు. వేధింపులు తాళలేక అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుందని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో అందించిన రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు తీసేశారని విమర్శించారు.ఈ ప్రభుత్వం ఒక్క సాగునీటి ప్రాజెక్టునైనా పూర్తి చేసిందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. కర్నూలు జిల్లా నుంచే ఎక్కువ వలసలు ఉన్నాయని, టీడీపీ అధికారంలోకి వస్తే కర్నూలు జిల్లాకు సాగునీరు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.బీసీలను అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత తనదని అన్నారు. జగన్ పాలనలో బీసీలపై దాడులు జరిగాయని, వైసీపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారని జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. యువతకు జాబ్ రావాలంటే బాబు రావాలని నినాదమిచ్చారు. యువగళం కింద ఏటా 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువత ఎక్కడికీ వెళ్లనక్కర్లేదని, ఇంట్లో కూర్చునే పని చేసుకోవచ్చని అన్నారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన గెలుపును ఎవరూ ఆపలేరని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. జగన్ పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, నిరుద్యోగుల్లో బాధ కనిపిస్తోందని జగన్ సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి లేక వలసలు వెళుతున్నారని, ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను వచ్చానని ఆయన అన్నారు. కాగా పత్తికొండ సభకు టీడీపీ శ్రేణులు, జనం పెద్ద సంఖ్యలో వచ్చారు.



## భారత్ జోడో న్యాయ్ యాత్ర పున: ప్రారంభం

**కోల్‌కతా, జనవరి 28 (శ్రీచక్ర) :** రెండు రోజుల విరామం తరువాత భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం పున:ప్రారంభమయింది. పశ్చిమ బెంగాల్‌లోని జల్పయిగురి వద్ద యాత్రను రాహుల్‌గాంధీ ఆదివారం పున:ప్రారంభించారు. తరువాత ఇక్కడ నుంచి సిలిగురికి యాత్ర చేరుకుంది. సిలిగురి వద్ద బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'విద్వేషానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడ్డం పశ్చిమ బెంగాల్‌లోని ప్రతి ఒక్కరి బాధ్యత. అందరూ ఐక్యంగా నిలబడాలి. దేశానికి బెంగాల్ మార్గం చూపాలి' అని తెలిపారు. కాగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు భారత్ జోడో న్యారు యాత్రకు విరామం ఇచ్చారు. మణిపూర్, నాగాలాండ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహర్‌ల్లో 12 రోజుల పాటు నిర్విరామంగా సాగిన యాత్రకు ఈ నెల 25 మధ్నాహ్నం నుంచి విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే.



## 9వ సారి బిహార్ సీఎంగా నితీశ్ కుమార్ ప్రమాణం



**పాట్నా, జనవరి 28 (శ్రీచక్ర) :** బిహార్లో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తెర పడింది. ఎట్టకేలకు బీజేపీ మద్దతుతో తిరిగి ఎన్డీయేలోకి చేరిన నితీశ్ కుమార్ 9వ సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ), కాంగ్రెస్‌తో 18 నెలల పాలనకు ముగింపు పలికిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆయన మహాఘటబంధన్ కూటమి నుంచి వైదొలగి బీజేపీలో చేరారు. దీంతో ఆర్జేడీతో జేడీయూ బంధం తెగిపోయింది.

# కొత్త జిల్లాలతో తీరని సమస్యలు

- **కనీస రహదారికినోచుకోని పల్లెలు**

**ఆదిలాబాద్,జనవరి28(శ్రీచక్ర) :** ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల ప్రజలు నేటికీ రహదారి సౌకర్యానికి నోచుకోవడం లేదు. మంచినీటి కోసం గిరిజన గ్రామాలు అల్లాడుతున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల సమస్యలు దూరం కాలేదు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించే ముందు ప్రజల అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాను ఏర్పాటు చేసినా సమస్యలను మాత్రం పరిష్కరించలేకపోయింది. నేటికీ అనేక గ్రామాలకు కాలిబాటలు కూడా లేవు. దీంతో ఇతర గ్రామాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా, పంటలను విక్రయిద్దామన్నా కొండలను ఎక్కి దిగాల్సి వస్తుంది. రహదారి, తాగునీరు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్తగా ఏర్పడ్డ ఈ జిల్లాలో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని స్థానిక గిరిజన సంఘాలు కోరుతున్నాయి. అనేక గిరిజన గ్రామాల్లో నేటికీ విద్యుత్ సౌక్యం లేకుండా పోయింది. ఇలాంటి గ్రామాల్లో అభివృద్ధి మాటెలా ఉన్నా అక్కడికి చేరుకోవడానికి దారులు కూడా లేవు. గిరి ప్లలెలకు రహదారి, విద్యుత్తు సౌకర్యం కల్పించ డానికి కృషి చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు. ఆయా గూడాల్లోని గ్రామాల్లో నేటికీ బోరు మాత్రమే ప్రజల నీటి అవసరాలను తీరుస్తోంది. అనేక గ్రామాల్లో ఇప్పటికీ చెలిమెలు, వాగు నీటితోనే గొంతు తడుపుకొంటున్నారు. గిరిజనుల గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరవ-య్యాయి. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంతో పలుచోట్ల గ్రామీణులు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. దట్టమైన అడవుల్లో, మొనదేలిన రాళ్ల మధ్య నడుస్తూ బతుకుపోరాటం చేస్తున్నారు. చినుకు పడితే కాలు తీసి ముందుకు వేయలేని విధంగా బురద దారులు, వంతెనలు లేని అనేక గ్రామాల ప్రజలు వర్షాకాలం బాహ్య ప్రపంచానికి దూరం అవుతున్నారు. విద్యుత్ వెలుగులు, తాగు నీరు, రహదారులు వంటి సదుపా యాలు కొరవడిన గ్రామాల్లో ప్రజలు అవస్థలుపడటం పరిపాటిగా మారింది. ఓటర్లుగానే తప్పితే మనుష లుగా తమను నాయకులు గుర్తించడం లేదంటూ గిరిజనులు వాపోతున్నారు. కొండకొనలతో సహజీవనం చేస్తూ, మౌలిక సదుపాయాలు కొరవడి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న పల్లెలపై నేతలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గ్రామాలు ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ విద్యుత్తు వెలుగులకు నోచుకో లేదు.



# కార్పొరేట్ సంస్థలు ప్రవేశానికి అనుమతి నిరాకరించాలి : ఎంపీ అవినాష్ రెడ్డి





**ప్రొద్దుటూరు, జనవరి 28 (శ్రీచక్ర) :**

కార్పొరేట్ సంస్థలు ప్రొద్దుటూరు పట్టణంలో ప్రవేశించేందుకు అనుమతి విషయంలో కఠిన తీర్మానం చేయాలని ఎంపి అవినాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వివేకానంద క్లాత్ మార్కెట్ లో కార్పొరేట్ వ్యవస్థలతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు ఇబ్బంది అనే విషయమై నిర్వహించిన బహిరంగ సభలో ఎంపి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా వస్త్ర వ్యాపారుల జేఏసీ గౌరవాధ్యక్షులు పల్లా శేషయ్య మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థలతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు ఇబ్బందికరమని, వీటి ఆగమనాన్ని నిరోధించేందుకు ప్రజల మద్దతు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ తమ సమస్యలు వినేందుకు విచ్చేసిన ఎంపి, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రిలయన్స్ వారు కూడా ప్రొద్దుటూరు పట్టణంలో స్వంత మాల్ ఏర్పాటు చేయాలని ఆలోచించి సరైన వ్యాపారం వుండదని అద్దె భవనాలలో నడుపుతున్నారని వివరించారు. కార్పోరేట్ వారు ప్రవేశించి తొలుత ప్రజలను భారీ డిస్కౌంట్ లతో ఆకర్షించి, తరువాత ధరలు పెంచే ప్రమాదం వుందన్నారు. ఈ తరుణంలో పట్టణంలో వున్న చిన్న, మధ్య తరగతి వ్యాపారులం 500 మంది వేరే ఆదాయ మార్గాలను చూసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం ఆ కార్పొరేట్ సంస్థల వారు ప్రజలపై భారం మోపుతారని వివరించారు. కావున ప్రజలు గమనించి నాణ్యత, మన్నిక కలిగి సరసమైన ధరలకు వస్త్రాలు అందించే తమను ఆదరించాలని కోరారు. అనంతరం ఎంపి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థలు చిన్న, మధ్య తరగతి పట్టణాలలోకి ప్రవేశించకుండా నిరోధించే విషయమై సీఎం జగన్ మోహన్ రెడ్డి కి వివరించామని, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. కార్పోరేట్ సంస్థలు ఏర్పాటైన తొలి రోజు నుండి డిస్కౌంట్లతో ప్రజలను ఆకర్షించి మోనోపలీ సృష్టించే ప్రమాదం వుందన్నారు. కావున వారు చిన్న, మధ్య తరగతి పట్టణాలలోకి ప్రవేశించే సమయంలో మున్సిపల్, ఎలక్ట్రికల్ శాఖల వారు అనుమతులు ఇవ్వకుండా తీర్మానం చేయాలని వివరించారు. ప్రజలకు ఈ విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్పోరేట్ సంస్థల ప్రవేశంపై శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎంపి సూచనలు పాటిస్తూ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్, పాలకమండలి తో కలిసి తీర్మానం చేస్తామని వివరించారు. కార్పోరేట్ సంస్థల ప్రవేశం నివారించేందుకు తొలి భీజం వేస్తామని హామీ ఇచ్చారు.

## ఈ నెల 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కర్నూలులో సర్పంచుల నిరసన దీక్ష

- ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి



**కర్నూలు, జనవరి 28(శ్రీచక్ర) :**

కర్నూలు నగరంలో పంచాయతీరాజ్ చాంబర్ కార్యాలయంలో సర్పంచుల సంఘం నాయకులతో కలిసి ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిరభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిర్రు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా 73, 74 రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 243 జి 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలలోని నిధులు, విధులు ,అధికారాలను స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎంపీపీ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ లకు బదలాయించి గ్రామపంచాయతీ ,మండల పరిషత్తులు ,జిల్లా పరిషత్తులను బలోపేతం చేయాలన్నారు. అదేవిధంగా సర్పంచులు 16 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ వర్ధంతి ఈ నెల 30వ తారీకు కర్నూలు జిల్లా కేంద్రంలో గౌరీ గోపాల్ హాస్పిటల్ ఎదురుగా ధర్నా చౌక్ నందు ఏర్పాటుచేసిన నిరసన దీక్ష చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయాలకతీతంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సర్పంచులు ,ఎంపీటీసీలులి నిరాహార దీక్ష చేపట్టి లిఈ సమస్యలు మావి కావు మమ్మల్ని నమ్మి మాకు ఓటేసిన మూడున్నర కోట్ల గ్రామీణ ప్రజలవి అని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసి నిధులు విధులు అధికారాల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం అయినది. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, ఉమ్మడి సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.రామచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షులు భాగ్యరత్న, జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి తదితులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతున్న ముస్లింలు

- కర్నూలు టీడీపీ ఇన్‌చార్జీ టీజీ భరత్



**కర్నూలు, జనవరి 28(శ్రీచక్ర) :**

కర్నూల్లో ఉన్న ముస్లీంలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. రానున్న తెదేపా, జనసేన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందని చెప్పారు. ఆదివారం 5వ వార్డులో నిర్వహించిన ముస్లీంల ఆత్మీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన మియా బాషా, సయ్యద్ మోహిద్, ఖాద్రి, ముల్తానీ, హబీబ్ లు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూల్లో తెలుగుదేశం పార్టీ రోజురోజుకూ బలోపేతం అవుతోందన్నారు. ఏ వార్డులో చూసినా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాలని చూస్తున్నారన్నారు. తాను గెలిస్తే మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. కర్నూల్లో పుట్టి పెరిగిన తనకు కుల, మత బేధాలు లేవన్నారు. కొందరు రాజకీయ నాయకులు కేవలం మతం పేరుతో ఎన్నికల్లో నెగ్గాలని చూస్తారన్నారు. అయితే గెలిచిన తర్వాత ప్రజలకు ఉపయోగపడే పనులేమీ చెయ్యరన్నారు. టిడిపి హయాంలో వచ్చిన ఉర్దూ యూనివర్శిటీనీ ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ఇండస్ట్రియల్ జోన్ తెచ్చి, విమానాశ్రయం ఏర్పాటుచేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదన్నారు. ఇవన్నీ యువత అర్థంచేసుకుంటున్నట్లు చెప్పారు. తనను గెలిపించేందుకు పెద్ద ఎత్తున ముస్లీంలు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. గెలిచిన తర్వాత అందరికీ మేలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, వార్డు నేతలు చెన్నారెడ్డి, బాలు, ఎజాష్, రాజేష్, హిదాయత్, లలితమ్మ, ఇంద్రజ, నాగరాజు, షఫి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జామ ఆకులు ఆ సమస్యను తగ్గిస్తుందా?

జామకాయలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో మనం చూస్తూనే ఉంటాం.. జామ కాయలు మాత్రమే కాదు.. జామ ఆకులు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు.. జామకాయల్లో కేలరీలు తక్కువగా, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈపండ్లు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తాయి. అలాగే దీని ఆకులు కూడా మనకు మంచి మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు..ఈ ఆకులను హెర్బల్ టీగా కూడా ఉపయోగిస్తారు. ఇది మన శరీరాన్ని ఎన్నో శారీరక సమస్యల నుంచి కాపాడుతుంది. రోజూ జామపండును తినడం వల్ల శరీరంలో విటమిన్లు, ఖనిజాల లోపం పోతుంది. ఈ పండు మీరు బరువు తగ్గడానికి కూడా ఎంతో సహాయపడుతుంది.

## రామ సేవకులను అభినందించిన విహెచ్‌పి



**ప్రొద్దుటూరు, జనవరి 28 (శ్రీచక్ర) :**

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ఆదివారంఘనంగా రామసేవకుల అభినందన సభ నిర్వహించారు. జనవరి 22వ తేదీ 2024 సోమవారం రామ జన్మభూమి అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రతి ఇంటికి అక్షింతలు చేర్చే కార్యక్రమం జనవరి ఒకటో తారీకు నుంచి అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వహించాలని తెలిపిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ వివిధ క్షేత్రాలను కలుపుకొని అనేకమంది రామసేవకులతో ప్రతి వీధిలో అక్షింతలు పంచే కార్యక్రమం జయప్రదంగా జరిగిందని, ఇందులో పాల్గొన్నటువంటి గ్రామ సేవకులను అభినందిస్తూ శ్రీకృష్ణ గీతాశ్రమంలో కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చితీరాల నాగార్జున రావు, విభాగ్ సంపర్కు ప్రముఖ మారెళ్ళ మల్లికార్జున రావు, వివేకానంద సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ నరసయ్య, కార్యదర్శి కే విజయకుమార్, నగర అధ్యక్షుడు నాగముని రెడ్డి కాల్వ చలపతి, రామసేవకులు పాల్గొన్నారు.

## షర్మిల సభకు ఘనంగా ఏర్పాట్లు

**కడప సిటీ, జనవరి 28 (శ్రీచక్ర) :**

జనవరి 29వ తారీకు సోమవారం కడపలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కార్యకర్తల సమావేశం కు, ఏపీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల రెడ్డి వి చ్చేస్తున్నారని ఆ పార్టీ ప్రచారకర్త యన్ తులసి రెడ్డి తెలియపరిచారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి ఆదివారం సాయంకాలం ఇడుపులపాయల చేరుకుని ఆదివారం రాత్రి అక్కడ బస్ చేసిసోమవారం29వ ఉదయం 10 గంటలకు కడప శివారులోని జయ రాజా గార్డెన్స్ కు చేరుకుంటారు. కడపలో జరగబోయే కడప, అన్నమయ్య జిల్లాల కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సమన్వయ సమావేశం జరుగుతుంది అన్నారు. కడపలో కార్యక్రమం అయిపోయిన తర్వాత సాయంకాలం బయలుదేరికాజీపేట, మైదుకూరు, ఆళ్లగడ్డ, నంద్యాల మీదుగా కర్నూలు చేరుకుంటారు. అక్కడ కర్నూలు, నంద్యాల జిల్లాల కార్యకర్తల తోటి పార్టీ సీనియర్ శ్రేణులతోటి సమన్వయ కార్యక్రమం జరుపుతారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి, రఘువీరారెడ్డి, పల్లంరాజా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొంటారు అన్నారు.

## రేపు జరగబోయే కాంగ్రెస్ పార్టీ మీటింగ్ జరగబోయే ప్రాంగణం ఇదే

**కడప సిటీ, జనవరి 28 (శ్రీచక్ర) :**



రేపు జరగబోయే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశ ప్రాంగణాన్ని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి పర్యవేక్షించారు. అన్నమయ్య జిల్లా,కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ రేపు వేలాదిగా తరలివస్తున్న సందర్భంగా మౌలిక వసతులు అందజేసే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని. కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న విష్ణు ప్రీతమ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టీఐ చైర్మన్ కోటపాటి లక్షమయ్య, నగర ఉప అధ్యక్షులు మధు రెడ్డి, ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాషా, కారుణ్య, ఎన్ఎస్‌యు ఐ జిల్లా అధ్యక్షులు బాబు, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు శివ,యూత్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు నందిమండలం వెంకటసుబ్బయ్య, ఫరూక్, మహేష్‌లు, పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుల నియామకం



**కడప సిటీ, జనవరి 28 (శ్రీచక్ర) :**

ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు లక్క రాజు రామారావు ఆదే శాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు బండి సు మంత్ కుమార్ జిల్లా లోని జమ్మల మడుగు, మైదుకూరు, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జమ్మలమడుగు గంధం సునీల్ కుమార్, మైదుకూరు కొత్తపల్లి మల్లికార్జున రెడ్డి, కమలాపురం ఆది శివప్రసాద్ లను నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించి ఆదివారం నగరంలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా సుమంత్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆదేశాలకు అనుకూలంగా యువత యొక్క సమస్యలపై పోరాడాలని దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని చేయుటకు కృషి చేయాలని రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి అండగా ఉంటూ పోరాటంలో యూత్ కాంగ్రెస్ ముందుంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు పులివెందుల బద్వేలు అసెంబ్లీ అధ్యక్షులు వంశీ యాదవ్, కొమ్మది శ్రీ సాయి, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం ధ్యాన సాధన చేయాలి





**ప్రొద్దుటూరు, జనవరి 28 (శ్రీచక్ర) :**

అనునిత్యం ధ్యాన సాధన చేయాలని ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సంస్థాన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు దేవకీ మాతాజి పేర్కొన్నారు. స్థానిక వసంతపేటలోని శ్రీ చౌడేశ్వరిదేవి తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో ఆదివారం ఓం మండలి శివశక్తి అవతార్ సేవాసంస్థాన్ ఆధ్వర్యంలో శివ భోలా నాధుని సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ నిత్యం ధ్యానసాధన చేయడం ద్వార మానసిక, శారీరక రుగ్మతలు తొలగిపోతాయని వివరించారు. నిత్యజీవితంలో క్రమం తప్పకుండా ఓంకార ధ్యానము చేయడం ద్వారా ఒత్తిడిని తొలగించుకుని ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఏకాగ్రతతో సవాళ్లను సులభంగా జయించవచ్చని పేర్కొన్నారు. జీవహింస మహాపాపమని మాంసాహారం భుజించరాదని, శాఖాహారం తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో మానవుడు యాంత్రిక జీవణం గడుపుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడన్నారు. ధ్యానం ద్వారా మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని ధ్యానం సాధన ప్రాముఖ్యతను వివరించారు. ఆధ్యాత్మిక చింతన పెంపొందించు కోవాలని తొటివారి పట్ల గౌరవంగా ప్రవర్తించాలన్నారు. చెడుగుణాలను వదలి సన్మార్గంలో నడవాలని, సమాజంలో సహృద్భావ వాతావరణాన్ని తీసుకురావడానికి కృషిచేయాలన్నారు. సమావేశం అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఓం మండలి సంస్థ జాతీయ నాయకులు ద్వారకా దేవ్, విజయ్ దేవ్, అంజనాదేవి, స్థానిక నాయకులు అవ్వారు సుబ్బరామయ్య, ఉప్పల వెంకటరమణ, లీలావతి దేవి. శివకుమారి, తిరుపతిదేవ్, మల్లిఖార్జున్, భక్తులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం .. ఓటును వేయడంలో నిర్లక్ష్యం వద్దు



**భీమవరం, జనవరి 28 (శ్రీచక్ర) :**

ఓటు విలువ తెలియక చాలా మంది ఓటును వేయడం నిర్లక్ష్యం చేస్తున్నారని, ఓటు వజ్రాయుధమని, ఓటును వేయడంలో నిర్లక్ష్యం వద్దని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ మేనేజర్ కే శ్రీనివాస్ అన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ అవరణలో ప్రయాణికులతో ఓటు హక్కు ప్రాముఖ్యత – వినియోగం అనే అంశంపై అవగాహన, ప్రయాణికుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రయాణికులు కొలసు ప్రభావతి (గుంటూరు), అర్ సూర్యకాంతం (విజయవాడ), వి రాజబాబు (గుడివాడ) మాట్లాడుతూ సుస్థిర పాలకులను ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ నిర్వహించి ఓటర్ గా నీ కర్తవ్యం విస్మరించరాదని, ఓటు కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వేయడానికి వేయించడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రైల్వే సూపర్ వైజర్ ఎస్ రాము, ఎస్ కే చాన్ భాషా, మల్లుల సీతారాం ప్రసాద్, రైల్వే సిబ్బంది ప్రయాణికుల పాల్గొన్నారు.

## శోభాయమానంగా సాగిన శ్రీరామదండు జైత్రయాత్ర

**భీమవరం, జనవరి 28 (శ్రీచక్ర) :**

జైశ్రీరామ్.. శ్రీరామ్ కి జై అంటూ శ్రీరామనామ స్మరణతో పట్టణ వీదుల్లన్ని మారుమ్రోగాయి. శ్రీరాముడు, సీతా, లక్ష్మణ్, హనుమాన్ ఉత్సవ విగ్రహాలతో శోభాయమానంగా శ్రీరామదండు జైత్రయాత్ర సాగింది. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని రామ భక్తులు భీమవరం ఎస్అర్ కేఅర్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాలివెల సత్యనారయణ గుప్తా అధ్వర్యంలో శ్రీరామదండు జైత్రయాత్ర నిర్వహించారు. శ్రీరాముడు, సీతాదేవి, రామబటులు, పెద్ద హనుమాన్, కాంతర, కోలాటం, శక్తి వేషాలు, గుర్రాలు, ఎడ్ల బండ్ల తో శోభాయాత్ర సాగింది. వీస్సాకోడేరు వరకు యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా దేవాలయ సమితి అధ్యక్షులు జై శివరామరాజు, కమిటీ సభ్యులు వెంకట నాయుడు, గురవయ్య, విష్, అర్ కృష్ణంరాజు, లారీల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.



## పెనుమంట్ర, పోడూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు



**భీమవరం, జనవరి 28 (శ్రీచక్ర) :**

పెనుమంట్ర పోడూరు మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెనుమంట్ర మండలం ఓడూరు గ్రామము లో రైతుభరోసా కేంద్రం మరియు సచివాలయము, వెల్నెస్ సెంటర్‌ను, ఆలమూరు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించబడిన ఎస్సీ కమ్యూనిటీహాల్,నాడు నేడు నిధులతో నిర్మాణం చేసిన పాఠశాల భవనానికి శంకుస్థాపన, వెలగలేరు గ్రామంలో సచివాలయం రైతు భరోసా కేంద్రంను (25లక్షలు) ప్రారంభోత్సవం చేశారు. రూ. 25కోట్ల రూపాయల వ్యయంతో మార్టేరు నుండి పాలకొల్లు రోడ్డు నిర్మాణానికి, కవిటం గ్రామం వంతెన వద్ద శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు చెరుకువాడ రంగనాధరాజు, ఆంధ్రప్రదేశ్,శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషన్రాజు,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ , రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య ,పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ గుడాల గోపి, పోడూరు మండల వైస్ ఎంపీపీ యిందుకూరి సీతారామరాజు పాల్గొన్నారు.

## "వీరవాసరంలో ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**భీమవరం, జనవరి 28 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టంకు వ్యతిరేకంగా భీమవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన కార్యక్రమాలు చేస్తూ గత కొంతకాలం కోర్టు విధులను బహిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, శనివారం రాత్రి పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో ప్రజలకు ఈ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొగళ్ల వెంకట రమణారావు మాట్లాడుతూ ఈ చట్టం అమలులోకి వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ నీలాతి రమేష్, న్యాయవాదులు బొక్క దామోదరరావు, బంటుమిల్లి కృష్ణ, ఉండపల్లి రమేష్ నాయుడు, నక్కా శివ శంకర్, జి. ఉమారాణి, కట్టా ప్రసాద్, పాలా శ్రీను, చంద్రశేఖర్ వంశీలు ఈ చట్టం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. వీరవాసరం పెద్దలు గుండా రామకృష్ణ, వీరవల్లి రామకృష్ణ, వీరవల్లి చంద్రశేఖర్, కురెళ్ళ నరసింహరావు, అడ్డాల శ్రీరామ చంద్రమూర్తి, కడలి నెహ్రు, తమ్మినీడి నాగేశ్వర రావు లు భీమవరం న్యాయవాదులు తమకు ఈ చట్టంపై అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతా పూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మీ, అశోక్, రిషి, రైతులు, వీరవాసరం మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు విధి నిర్వహణతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

- జిల్లా ఎస్పీ యు. వి.రవి ప్రకాష్
- భీమవరం డిఎన్ఆర్ కళాశాల గ్రౌండ్లో ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ మ్యాచ్
- విజేతగా భీమవరం సబ్ డివిజన్ టీం



**భీమవరం, జనవరి 28 (శ్రీచక్ర) :**

పోలీసులు విధి నిర్వహణతో పాటు క్రీడల్లో కూడా పాల్గొంటే శారీరిక దృఢంతోపాటు మానసిక ధైర్యాన్ని పొందగలుగుతారని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ యూ. వి.రవిప్రకాష్ పేర్కొన్నారు.ఆదివారం భీమవరం డిఎన్ ఆర్ కాలేజీ గ్రౌండ్లో భీమవరం సబ్ డివిజన్, నరసాపురం సబ్ డివిజన్ పరిధిలోగల పోలీస్ సిబ్బంది మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. భీమవరం సబ్ డివిజన్ పరిధిలో గల టీంలో అడిషనల్ ఎస్పీ ఏ టి వి రవికుమార్, భీమవరం డిఎస్పి బి.శ్రీనాథ్, భీమవరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, భీమవరం వన్ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వరరావులు, నరసాపురం సబ్ డివిజన్ తరపున పాలకొల్లు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సతీష్ పాలకొల్లు టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ బాదం శీను, ఎస్సై డి రామ్ కుమార్ మరియు నర్సాపురం సబ్ డివిజన్ సిబ్బంది కలిసి ఒక జట్టుగా ఏర్పడ్డారు. ఈ రెండు సబ్ డివిజన్లు డిఎన్ఆర్ కళాశాల గ్రామములో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఇందులో మొదటగా ఇరు టిముల కెప్టెన్ లు వారి వారి జట్లు ను అడిషనల్ ఎస్పీ ఏటీవీ రవికుమార్‌కి పరిచయం చేసారు, తరువాత భీమవరం డీస్పీ బి. శ్రీనాథ్ టాస్ వేశారు, పాలకొల్లు టీం మెదటి బౌలింగ్ చేసారు. నిర్ణీత 15 ఓవర్ల మ్యాచ్లో భీమవరం సబ్ డివిజన్ మొదటి బ్యాటింగ్ చేసి 105 రన్స్ చేసినది, తర్వాత పాలకొల్లు సబ్ డివిజన్ బ్యాటింగ్ చేసి నిర్ణిత 15 ఓవర్లు లో 79 చేశారు, ఈ మ్యాచ్లో భీమవరం సబ్ డివిజన్టీం 27రన్స్ తేడాతో గెలిచినదిఓ.నర్సాపురం పోలీస్ సబ్ డివిజన్ జట్టుపై భీమవరం పోలీస్ సబ్ డివిజన్ జట్టు విజయం సాధించిందినట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్పీ యు వి రవి ప్రకాష్ మాట్లాడుతూ నిత్యం విధులు నిర్వహించే పోలీసులకు అప్పుడప్పుడు విరామ సమయలలో క్రీడలు ఆడటం వలన వారికి సరి కొత్త ఉత్తేజము మరియు ఉల్లాసము తో విధులు ఇంకా బాగా నిర్వహిస్తారు పేర్కొన్నారు.

## 30 నుంచి మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాలు

- క్విట్ ఇండియా స్థూపం వద్ద బ్రోచర్‌ను అవిష్కరణ



**భీమవరం, జనవరి 28 (శ్రీచక్ర) :**

ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు శ్రీవిజ్ఞానవేదిక, సెయింట్ మేరీస్, కుష్టు వ్యాధి నివారణ కేంద్రం, క్విట్ ఇండియా స్థూప నిర్మాణ కమిటీ అధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాలను భీమవరంలో నిర్వహిస్తున్నామని నిర్వాహక సభ్యులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, బోండా సుబ్బారావు, అరసవల్లి సుబ్రమణ్యం తెలిపారు. స్థానిక క్విట్ ఇండియా స్థూపం వద్ద మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలతో అన్ని ప్రాంతాల్లోనూ సదస్సులు, అంటరానితనం నిర్మూలన ర్యాలీలు, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, జతికులమత రహితంగా అందరితో కలిసి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు, ఎస్ కే చాన్ భాషా, షేక్ బాబాజీ సాహెబ్, పి అమూల్య రావు, వారణాసి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చలి కూర తినడం వల్ల ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు..!

మనలో చాలామంది బచ్చలికూరతో చేసిన వంటకాలను తినడానికి ఎంతగానో ఆసక్తి చూపిస్తారనే సంగతి తెలిసిందే. బచ్చలికూరతో చేసిన వంటకాల వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు చేకూరే అవకాశం అయితే ఉంటుంది.రక్తహీనత సమస్యకు చెక్ పెట్టడంలో బచ్చలికూర సహాయపడుతుంది. మెదడు, నరాలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు బచ్చలి కూరతో సులువుగా చెక్ పెట్టవచ్చు.బచ్చలి కూర తీసుకోవడం వల్ల చర్మానికి కొత్త మెరుపు వస్తుందని చెప్పవచ్చు. రోజువారీ ఆహారంలో బచ్చలికూరను భాగం చేసుకోవడం ద్వారా సులభంగా బరువు తగ్గే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు. మూత్ర విసర్జన సమస్యలకు చెక్ పెట్టడంలో బచ్చలికూర ఉపయోగపడుతుంది. శరీరంపై పుండ్లు ఉంటే బచ్చలి ఆకుల రసాన్ని కాలిన పుండ్లపై పెట్టడం ద్వారా సమస్యను దూరం చేసుకోవచ్చు. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా చేయడంలో బచ్చలి కూర ఎంతగానో సహాయపడుతుంది. పచ్చకామెర్లు వచ్చి తగ్గిన తర్వాత బచ్చలి కూర తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# పేదలకు ఆహార... పోస్టల్ ఇన్సూరెన్స్ కాలపరిమితి ఏడాది కాదు..జీవితకాలం

- ఎలా తీసుకోవాలో తెలుసుకోండి..
- అవగాహన లేక పేదలకు నష్టం

**బాలాయపల్లి, జనవరి 28 (శ్రీచక్ర) :**

పోస్టాఫీస్‌లో ఇన్సూరెన్స్ పాలసీ కార్మికలకు దినచర్య కూలీలకు ఎంతో మేలు చేకూరుతుంది. అవగాహన లేక ఈపథం నీరు కారిపోతుంది. ఈ పాలసీ అందుబాటులో ఉంది.అయిన అవగాహన లోపం తపాలా శాఖ నిర్లక్ష్యం ఈ రోజు మేము మీ జీవితమంతా తపాలా శాఖ పోస్ట్ బీమా పాలసీ పేదలు తెలుసుకోవాల్సిందే!.పోస్టల్ జీవిత బీమా ఐఆర్‌డిఎఐ పరిధిలోకి రాదు.ఇందులో పాలసీ దారుడు బోనస్ ప్రయోజనాన్ని పొందుతాడు. ప్రతి సంవత్సరం పోస్టాఫీసు ద్వారా బోనస్ ప్రకటించ బడుతుంది. ఈ బీమా పాలసీ పేరు పోస్ట్ ఆఫీస్ గ్రామ సురక్ష. ఇది రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్ పి ఎల్ ఐ) పథకం.ఈ ఇది 1995 లో ప్రారంభించబడింది.ఇది భారతదేశంలోని గ్రామీణ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిడం జరిగింది.ఈ పథకం 19 సంవత్సరాలు నుంచి 55 సంవత్స రాలు.గరిష్ట భీమా మొత్తం రూ 10 వేల చెల్లించా లి.నాలుగు సంవత్సరాల తర్వాత రుణ సదు పాయం లభిస్తుంది. ఈ పాలసీని మూడేళ్ల తర్వా త సరెండర్ చేయవచ్చు. ఇండియా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మొబైల్ యాప్‌లో లభ్యమయ్యే సమాచారం ప్రకారం.బోనస్ రూ .60 హామీ మొత్తా నికి అంటే రూ. లక్ష బీమా మొత్తంలో ఒక సంవత్స రం బోనస్ రూ. 6000 వస్తుంది.

**నామినీకి మెచ్యూరిటీ ప్రయోజనం..**

ఈ పాలసీ ప్రత్యేకత బీమా చేసిన వ్యక్తి మరణించినప్పుడు నామినీకి మెచ్యూరిటీ ప్రయోజనం లభిస్తుంది. లేదా 80 సంవత్సరాల జీవితకాలం పూర్తయిన తర్వాత




అతను మెచ్యూరిటీ ప్రయో జనాన్ని పొందుతాడు. ఈ పాలసీ కింద మెచ్యూ రిటీ వయోపరిమితి 50, 55, 58 మరియు 60 సంవత్సరాలు.

**నెలవారీ ప్రీమియం ఎంత..**

ఆర్‌పిఎల్‌ఐ పథకం కింద ప్రీమియం మొత్తంగ ఎవరైనా 19 సంవత్సరాల వయస్సులో 5 లక్షల బీమా కట్టితే మెచ్యూరిటీ వయస్సు 60 సంవత్స రాలు ఉంటుంది. ప్రతి నెలా ప్రీమియం. మొత్తం రూ. 705 అవుతుంది.58 సంవత్సరాల అయితే ప్రీమియం రూ .732లు ఉంటుంది , 55 సంవత్స రాల ప్రీమియం అయితే రూ 758లు ఉంటుంది.50 సంవత్సరాల ప్రీమియం రూ 810లు ఉంటుం ది.

**మెచ్యూరిటీపై 17.30 లక్షలు..**

మెచ్యూరిటీ మొత్తం 60 సంవత్సరాల మెచ్యూరిటీకి 17.30 లక్షలు, 58 సంవత్సరాలకు 16.70 లక్షలు, 55 సంవత్సరాలకు 15.80 లక్షలు. 50 సంవత్సరాలకు 14.30 లక్షలు. బోనస్ లెక్కిం చడం చాలా సులభం. ఇది వార్షిక బీమా మొత్తా నికి రూ. 60. దీని ప్రకారం ఒక లక్ష బీమా మొత్తం మీద బోనస్ రూ. 6000 అయింది. 5 లక్షల బీమా మొత్తంలో వార్షిక బోనస్ 30 వేల రూపాయలుగా మారింది. 18 ఏళ్ల బాలుడు 60 సంవత్సరాల ప్రణాళికను ఎంచుకుంటే.. 41 సంవత్సరాలలో మొత్తం బోనస్ రూ .12.30 లక్షలు. ఈ 41 సంవత్సరాలలో అతను రూ. 3.46 లక్షలు ప్రీమియంగా డిపాజిట్ చేస్తాడు.

# చిరు సహాయమైనా పొందేవారి మోములోసంతోషం తృప్తి నిస్తుంది

- మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.విరావు







**రామచంద్రపురం, జనవరి28 (శ్రీచక్ర) :**

మంనం చేసే సహాయం చిన్న దైనా ఆసహాయం అందంకునే వారి మోములో సంతోషం తమకు ఏంతో సంతృప్తి ఇస్తుందని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి. రావు అన్నారు.ఆదివారం విద్యోదయ చారిటిబుల్ ట్రస్టు కియు.ఎన్ ఎఫ్ బాక్స్ లు ద్వారా సేకరించిన సొమ్మును రావు చేతులు మీదుగా అందజేశారు.దీంతో విద్యార్థులలో పరోపకార గుణమును పెంపొదించి, సాటివారికి సాధ్యమైనంత సహాయం చేయాలనే ఆలోచనతో మోడరన్ విద్యాసంస్థల వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ బాక్స్ ల ద్వారా సేకరించిన 9వే 733 రూపాయల మొత్తాన్ని పట్టణంలోని విద్యోదయ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రాంబాబుకు జి.వి.రావు అందజేసారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా తాము యు.ఎస్.ఎఫ్ బాక్స్‌ల ద్వారా సేకరించిన మొత్తాన్ని విద్యోదయ చారిటబుల్ ట్రస్ట్‌కి అందజేస్తున్నామని,మనం చేసే చిరు సహాయం వల్ల అవతలి వారి మోములో సంతోషం చూడటం చాలా గొప్ప తృప్తిని ఇస్తుందని రావం ఈసందర్భంగా పేర్కొన్నారు.అనంతరం విద్యోదయ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ జి. వి. రావు సేవాకార్యక్రమలలో తన వంతు సహాయం చేయడంలో ముందు ఉంటారని, ఆయనతో పాటు మోడరన్ విద్యాసంస్థల విద్యార్థులకు కూడా ఈ పరోపకార గుణమును అలవర్చుటకు కృషి చేస్తున్న రావు అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, మోడరన్ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపిలోకి వలసల జోరు

- సాదరంగా ఆహ్వానిస్తున్న టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ రాజా






**ప్రత్తిపాడు, జనవరి 28 (శ్రీచక్ర) :**

రౌతుల పూడి మండలం శృంగ వరం గ్రామంలో వైస్సార్సీపీని వీడి పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరారు. వీరందరికి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజు టీడీపీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు....వైస్సార్సీపీకి చెందిన మాజీ ఎంపీటీసీ, ముగ్గరు పంచాయతీ వార్డ్ సభ్యులు, మరియు దాదాపు 100 కుటుంబాలు వైస్సార్సీపీని వీడి టీడీపీ లో చేరారు.. ఈసందర్భంగా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ సత్య ప్రభ రాజా మాట్లాడుతూ పార్టీ లో చేరిన వారందరికీ స్వాగతం పలికారు.పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరూ పార్టీ కోసం శ్రమించాలి అని సత్య ప్రభ రాజా పిలుపు నిచ్చారు.టీడీపీ,జనసేన ల ఆధ్వర్యంలో అధికారం లోకి రావడం ఖాయం అని సత్య ప్రభ అన్నారు. గాది రాంబాబు, వార్డు నెంబర్ బొంగు నాని, వార్డు నెంబర్ ఇసరపు దేవుళ్ళు, వార్డు నెంబర్ బడే అప్పయ్యమ్మ, మాజీ ఎం.పి.టి.సి కురందాసు నాగేశ్వరావు, బైరా నాని, పల్లా నాగేశ్వరావు, ఇసరపు దేవుళ్ళు, బడే కొండబాబుగార్లతో 100 కుటుంబాలు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో తమరాల సత్య నారాయణ, లొండా దేవుడు, వాసంశెట్టి సాంబాశివ.. పైలా సాంబ శివ రావు, ఇటంశెట్టి సూర్య భాస్కర్, గంటిమళ్ళ రాజ్య లక్ష్మి, గొల్లపల్లి బుజ్జి, పర్వత సురేష్, ,సింహాద్రి పెదబాబు, వెన్నా శివ,జట్లా రాజా, నందమూరి రాజా, తిరుమల దొర, వర్మ, బుద్దాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

- డిప్యూటీ సీఎం కాటూరి. నారాయణస్వామి వెల్లడి
- ప్రతి పేదవాడి వెనకాల జగన్మోహన్ రెడ్డి ఉన్నారు
- మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వెల్లడి

**కోట, జనవరి 28 (శ్రీచక్ర) :**









ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కాటూరి నారాయణస్వామి అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ నవరత్నాల్లో భాగంగా అందరికీ ఉపయోగపడే విధంగా పలు రకాల సంక్షేమ పథకాలను అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకుపోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.అనంతరం మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడి వెనకాల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం కోట మండలంలోని గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటుచేసిన సామాజిక సాధికారిక బస్సు యాత్ర కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని అనగదొక్కడానికి వైయస్సార్ కుటుంబంలో నుండి వై ఎస్ షర్మిలను కాంగ్రెసులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చంద్రబాబు నాయుడు చేశాడని గుర్తు చేశారు. ఎవరు ఎన్ని పన్నాగాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఏమి చేయలేరని తెలిపారు. అంతేకాకుండా గతంలో తమపై చంద్రబాబు నాయుడు పార్టీ మారుతున్నట్లు తమపై దుష్ప్రచారాలు చేయడం జరిగిందన్నారు.తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏది చెపితే దానికి శిరోధార్యం అని చెప్పారు.అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డి గీత గీస్తే ఆ గీతలో పొమ్మంటే అదే గీతలో పోయేదానికి శిరస్సు వంచి సిద్ధంగా ఉన్నానని అన్నారు.రామన్న ఎన్నికలకి తమను ఎమ్మెల్యేగా,ఎంపీగా నిలబడడానికి నరసారావు పేటకి కానీ,ఎక్కడికి వెళ్ళమన్న అక్కడికి వెళతానన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి పుణ్యాన రెండుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా అయ్యానని ఆయన పెట్టిన బిక్ష అని గద్దించి చెప్పారు.అనంతరం గూడూరు నియోజకవర్గం తరపున పోటీలో ఉన్న మెరుగ మురళిని ఉద్దేశించి మాట్లాడుతూ 2014, 2019 లో మీరుగా మురళిని గూడూరు అభ్యర్థిగా పోటీలో పెట్టాలని ప్రయత్నాలు జరిగినా అనివార్య కారణాలవల్ల మరొక అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు మేరిగా మురళి అన్న వైసీపీ పార్టీని నమ్ముకుని ఉండడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవలన ఎమ్మెల్సీగా,విప్ గా, ప్రస్తుతం గూడూరు నియోజకవర్గ తరఫున ఎమ్మెల్యే పోటీలో తమ పేరును ఖరారు చేయడం జరిగిందన్నారు.రాబోయే ఎన్నికల్లో మీరు వేసే ఓటు మేరీగా మురళి అన్న కి కాదు వైయస్ జగన్మోహన్ రెడ్డి కే అని గుర్తుపెట్టుకోవాలన్నారు. గూడూరు వైసీపీ అభ్యర్థి మేరిగా మురళి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు విజయవాడలో ఊహించని రీతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ప్రతి ఒక్కరూ బేరీజు చేసుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు కంటే మించిన నటుడు పాశం.సునీల్ కుమార్ అని ఎద్దేవా చేశారు.గూడూరు ప్రజలు నమ్మక ద్రోహాన్ని క్షమించరని అన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి నీ గురించి మాట్లాడే అర్హత పాశంకు లేదన్నారు. ప్రస్తుతం నేను ఈ పరిస్థితుల్లో ఉన్నాను అంటే మీరందరూ పెట్టిన బిక్ష సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా 2024 ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ వైసిపి కి తమను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ సామాజిక సాధికారక బస్సు యాత్ర కార్యక్రమంకు సీనియర్ వైసీపీ నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కనుపూరు ముత్యాలమ్మ ట్రస్ట్ సభ్యులు అయినటువంటి దువ్వూరు. సాయి కృష్ణారెడ్డి,పాదర్తి.రాధాకృష్ణారెడ్డి సమక్షంలో 1000 ప్లకార్డులతో ప్రజలు ప్రత్యక్షమవడం అందరిని ఆకట్టుకున్నాయి.కేరళ వాయిద్యాలు,భారీ బాణసంచా, బ్యాండ్ మేళాలతో రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డికి పూలవర్షంతో ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి ,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్,కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి,సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి. సంజీవయ్య,ఎమ్మెల్సీలు బీద మస్తాన్ రావు,బల్లి కళ్యాణ్ చక్రవర్తి, తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,నెల్లూరు మేయర్ స్రవంతి,పొనక దేవసేనమ్మ, ఆంధ్ర రాష్ట్ర వర్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ భాషా, సీనియర్ వైసీపీ నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,ఉదయగిరి నియోజకవర్గం ఇంచార్జ్ కొడవలూరు ధనంజయ రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ పలగాతి.సంపత్ కుమార్ రెడ్డి,దేవారెడ్డి నాగూర్ రెడ్డి, కొడవలూరు భక్తవత్సల రెడ్డి,శ్రీరామ్ గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్, మాజీ జెడ్పిటిసి ఉప్పల.ప్రసాద్ గౌడ్,తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మోటివేషన్ తరగతుల క్యాంపు

**కోట, జనవరి 28 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో టెన్త్ క్లాసు హాస్టల్ విద్యార్థులకు మోటివేషన్ క్యాంపు ప్రేరణ శిక్షణ తరగతులు ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నందు గూడూరు,సూళ్లూరుపేట ఎస్ డబ్ల్యూ పరిధిలోని వసతి గృహ విద్యార్థులు,వసతిగృహ సంక్షేమ అధికారులు ఏఎస్ బ్ల్యూఓఎస్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలలో పరీక్షలు అంటే భయాన్ని పోగొట్టి వారికి ఎగ్జామ్స్ పట్ల ప్రేరణ కలిగేలాగా సులభంగా ఎగ్జామ్స్ రాసే విధంగా పిల్లల్ని మోటివేషన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ విజయ కుమార్ రెడ్డి,జిల్లా సాంఘిక సాధికారిక అధికారి చెన్నయ్య,ముఖ్య అతిథులుగా హాజరవ్వడం జరిగింది.ఏ.ఎస్.డబ్ల్యూఎస్




మనోజ్,సుధామణి,కోట,చిట్టేడు,చిట్టమూరు, నాయుడుపేట, మల్లాం, గుణపాడు,సుళ్ళూరుపేట వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గం నుండి రా కదిలి రా కార్యక్రమానికి తరలిన నేతలు






**ఉదయగిరి/దుత్తలూరు/సీతారాంపురం, జనవరి 29 (శ్రీచక్ర) :**

దుత్తలూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పేల్లపూడి వెంకటరత్నం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో రా కదలిరా కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వెంకటరత్నం మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో నెల్లూరులో ఆదివారం నాడు రా కదలిరా కార్యక్రమానికి వాహనాలలో భారీగా తరులుతున్నారని తెలిపారు.దాదాపుగా మండలం నుంచి అనేక కారులు మరియు ప్రత్యేకంగా బస్సుల్లో భారీ సంఖ్యలో పాల్గొంటున్నారని అని అన్నారు. అనంతరం ఆయన జెండా ఊపి రా కదలిరా కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చీదర్ల మల్లికార్జున్, వెంకటరెడ్డి, వెంగళరావు, తదితర మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.అలాగే సీతారాంపురం మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు ,చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కలిసి నెల్లూరు పిలుస్తుంది  రా కదిలి రా కార్యక్రమానికి సుమారు 50 వాహనాల్లో తరలి వెళ్లారు. స్థానిక మండల నేతలు జండా ఊపి కార్యక్రమానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కలివెల జ్యోతి, మాజీ జెడ్పిటిసి కల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకుడు కానాల సిద్ధయ్య మాజీ మండల కన్వీనర్ ముట్టంశెట్టి చెన్నకేశవులు, మండల బూత్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి తురక వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, టీడీపీ మండల నాయకులు  చంద్ర రెడ్డి, బద్వేల్ రమణారెడ్డి, మండల దూదేకుల సంఘం అధ్యక్షుడు చెరుకూరు ఖాజావలి, సీనియర్ నాయకులు బసిరెడ్డి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామాకి సిద్ధమైన ఎంపీటీసీ సభ్యురాలు కాలే లక్ష్మి దేవి!

- **భూ పంపిణీకి మూడు లక్షల డిమాండ్ చేసిన వైసీపీ నాయకులు**

**ఉదయగిరి/వరికుంటపాడు, జనవరి 29 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలోని విరువూరు ఎంపీటీసీ సభ్యురాలు కాలే లక్ష్మిదేవి, ఆమె భర్త కాలే రమేష్ వైసీపీ పార్టీ కి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆదివారం నాడు వారు తమకు జరిగిన అన్యాయం, అవమానం పై గళమెత్తారు. నార్త్ కొండాయ పాలెం పంచాయతీ లో తమకు తెలియకుండా తాము రూపొందించుకున్న భూ పంపిణీకి అవసరమైన వివరాలను మరి కొంతమంది వారికి అనుకూలం గా మార్చుకున్నారని, మేము ఎంపీటీసీగా గెలిచేందుకు కృషి చేసిన దళితులకు భూ పంపిణీ చేయాలని అడగగా మమ్మల్ని మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని  డిమాండ్ చేశారా అని తెలిపారు. నిబంధనలకు తూట్లు పొడుస్తూ తమను రాజకీయం గా అణగ తొక్కే ప్రయత్నం లో బాగంగా పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపీటీసీ గా గెలుపొందేందుకు ఎన్నో కష్ట నష్టాలు భరించామని, అంతేకాకుండా గ్రామంలోని ఎంపీటీసీ పరిధిలోను వైసిపి కార్యకర్తలకు అండగా నిలిచామని తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వచ్చానని అన్నారు. అయితే తాము అర్హుల జాబితాను రూపొందించి మండల నాయకులకు మరియు అధికారులకు ఇవ్వగా స్థానిక మండల నాయకులు మరో వ్యక్తులు ఆ భూమిని ప్రతిపాదిస్తూ జాబితా రూపొందించడం తో మానసిక ఆవేదన గురై ఈ నిర్ణయం తీసుకున్నామని ఎంపీటీసీ దంపతులు పేర్కొన్నారు. వైసీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తో ఈ విషయం పై చర్చించి రాజీనామా పత్రాలను సమర్పిస్తామని తెలిపారు.



## రా కదలిరా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు



**నెల్లూరు, జనవరి 29 (శ్రీచక్ర) :**


నెల్లూరు జిల్లాలో ప్రధాన నగరంలో ఎస్‌జివిఎస్ మైదానంలో ఆదివారం నాడు రా కదలిరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాళ్లపాడు రిజర్వాయర్ ,పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్, ఉద్యోగ ఉపాధి కల్పనకు పరిశ్రమలు ఏర్పాటు చేయడం తదితర అభివృద్ధి కార్యక్రమాలు అటు నెల్లూరు నగరం నగరంలోని నెల్లూరు గ్రామీణంలోనూ అలాగే వివిధ నియోజకవర్గాల్లో ప్రధానమైన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎలిప్యాడ్ వద్ద వీడ్కోలు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ,జెడ్పీ మాజీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ ,టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న మాజీ మండల అధ్యక్షుడు రవీంద్రబాబు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికినారు.

## నూతన జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆదర్శ రాజేంద్రన్

**నెల్లూరు, జనవరి 29 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ విధులు నిర్వహిస్తున్న రోనంకి కూర్మనాద్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో  నూతన జిల్లా జాయింట్ కలెక్టర్ గా ఆదర్శ రాజేంద్రన్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.






# 250 కోట్ల కోట్ల క్లబ్‌లో హనుమాన్

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'హనుమాన్'  భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఇండియన్ తొలి ఒరిజినల్ సూపర్‌హీరో మూవీగా ఈ చిత్రం రాగా తేజ సజ్జా, అమృత అయ్యర్ ప్రధాన పాత్రల్లో నటించారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. తాజాగా ఈ చిత్రం 17 రోజుల్లో వరల్డ్ వైడ్‌గా రూ.250 కోట్ల మార్కును అందుకుంది. ఇక రానున్న రెండు రోజులు వీకెండ్ రావడంతో ఈ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. హనుమాన్ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కే నిరంజన్ రెడ్డి తెరకెక్కించగా.. కోలీవుడ్ భామ అమృతా అయ్యర్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించింది. వరలక్ష్మి శరత్ కుమార్, వినయ్ రాయ్, రాజ్ దీపక్ శెట్టి, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీకి గౌరా హరి-అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు. జాంబిరెడ్డి తర్వాత తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో వస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో ఈ సినిమాను జనాలు క్యూ కడుతున్నారు.

# కంగువలో విలన్ పాత్ర పోస్టర్ విడుదల




ప్రస్తుతం చాలావరకు హీరోలు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్‌పై ఫోకస్ పెడుతున్నారు. పైగా ఈ ప్రాజెక్ట్స్ తెరకెక్కించే క్రమంలో బ్జడెట్ విషయంలో కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ అవ్వడం లేదు. అలాంటి హీరోల్లో సూర్య కూడా ఒకరు. ప్రస్తుతం సూర్య 'కంగువ' అనే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. ఇప్పటివరకు 'కంగువ' నుంచి విడుదలయిన ప్రతీ గ్లింప్స్, పోస్టర్స్.. సినిమాపై ఆసక్తిని మరింతగా పెంచేశాయి. ఇందులో సూర్య.. మునుపెన్నడూ కనిపించని అవతారంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇక ఈ సినిమాలో విలన్ ఎవరో తాజాగా రివీల్ చేశారు మేకర్స్. శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కంగువ'లో టైటిల్ రోల్ ప్లే చేస్తున్నాడు సూర్య. ఇక తనను ఢీ కొట్టే విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ నటిస్తున్నట్టు మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. జనవరి 27న బాబీ డియోల్ పుట్టినరోజు కావడంతో 'కంగువ'లో విలన్ తానే అని చెప్తూ ఒక స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో బాబీ.. ఉధిరన్ అనే పాత్రలో నటిస్తున్నట్టు తెలుస్తోంది. హీరో సూర్య కూడా బాబీ డియోల్‌కు బర్త్ డే విషెస్ చెప్తూ.. ఈ పోస్టర్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. 'హ్యాపీ బర్త్ డే బాబీ డియోల్ బ్రదర్. మీ ఫ్రెండ్‌షిప్‌కు థాంక్యూ. కంగువలో గొప్ప ఉధిరన్‌లాగా కనిపించడం కోసం మీ ట్రాన్స్ఫార్మేషన్ అదిరిపోయింది. ప్రేక్షకులందరూ ఆయన కోసం ఎదురుచూడండి' అనే క్యాప్షన్‌తో లుక్‌ను ట్వీట్ చేశాడు సూర్య.


Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**